చర్లపల్లి డివిజన్‌లో జరిగిన బీఆర్ఎస్ నాయకుల సమావేశంలో మాట్లాడుతున్న ఉప్పల్ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి, చిత్రంలో నియోజకవర్గ ఎన్నికల ఇన్‌చార్జి రావుల శ్రీధర్‌రెడ్డి, కార్పొరేటర్ బొంతు శ్రీదేవి, తదితరులు



చిలుకానగర్‌లో ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ నేతలు రాగిడి లక్ష్మారెడ్డి, బన్నాల ప్రవీణ్ ముదిరాజ్

'ఉప్పల్'లో గులాబీ జెండా ఎగరాలి..

- బీఆర్ఎస్ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి
- ముమ్మరంగా ఎన్నికల ప్రచారం..

ఉప్పల్, అక్టోబర్ 19 : ఉప్పల్ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు తన వంతు కృషి చేయనున్నట్లు బీఆర్ఎస్ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు గురువారం చర్లపల్లి డివిజన్‌లో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఇప్పటికే ఉప్పల్‌లో సీఎం కేసీఆర్ సుమారు 2వేల 5వందల కోట్లతో పలు అభివృద్ధి పనులు చేపట్టి పూర్తి చేశారని, నియోజకవర్గ పరిధిలో వంద పడుకల వైద్యశాల ఏర్పాటుతో పాటు డ్రైనేజీ, రహదారుల నిర్మాణం, మంచినీటి సమస్యలను పరిష్కరించేందుకు 35కోట్ల నిధులు కేటాయించారన్నారు. నియోజకవర్గ పరిధిలోని నాయకులు, కార్యకర్తలకు అండగా ఉంటానని, ప్రతి ఒక్కరూ పార్టీ గెలుపు కోసం కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ బొంతు శ్రీదేవి , మాజీ కార్పొరేటర్ గొల్లూరి అంజయ్య, నాయకులు నాగిళ్ల బాల్‌రెడ్డి, పాండాల శివకుమార్‌గౌడ్, విద్యాసాగర్, కనకరాజుగౌడ్, గిరిబాబు, కడియాల యాదగిరి, లక్ష్మారెడ్డి, అనిల్, వినోద్, సానెం రాజుగౌడ్, ప్రభుగౌడ్, చల్లా వెంకటేశ్, కొమ్ము రమేశ్, హరినాథ్, కొమ్ము సురేశ్, రెడ్డినాయక్, ధనుంజయ్య గౌడ్, కనకయ్య, పుష్పలత, సత్తెమ్మ, లలిత పాల్గొన్నారు.

మల్లాపూర్ డివిజన్ పరిధిలో..

మల్లాపూర్, అక్టోబర్ 19 : ఉప్పల్ నియోజకవర్గం బీఆర్ఎస్ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించుకోవాలని కార్పొరేటర్ పన్నాల దేవేందర్‌రెడ్డి అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా గురువారం ఆయన మల్లాపూర్ డివిజన్ పరిధిలోని సూర్యనగర్ కాలనీలో ఇంటింటికి తిరుగుతూ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలను వివరిస్తూ.. కారు గుర్తుకు ఓటు వేసి బండారి లక్ష్మారెడ్డిని గెలిపించాలని కోరారు. బీఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు కలిసి కట్టుగా పనిచేసి ఉప్పల్‌లో గులాబీ జెండా ఎగుర వేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, మహిళలు పాల్గొన్నారు.

మీర్‌పేట్ హెచ్‌బీకాలనీ డివిజన్‌లో....

ఎన్నికల ప్రచారంలో భాగంగా మీర్‌పేట్ హెచ్‌బీకాలనీ డివిజన్ కైలాసగిరిలో కార్పొరేటర్ జె. ప్రభుదాస్, మాజీ కార్పొరేటర్ జి. శ్రీనివాస్‌రెడ్డిల ఆధ్వర్యంలో గడప గడపకు తిరుగుతూ కారు గుర్తుకు ఓటు వేసి ఉప్పల్ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు జంపాల్‌రె డ్డి, కత్తుల రాజ్‌కుమార్, జయపాల్, అశోక్, నవీన్‌గౌడ్, ఎల్లయ్య, రామకృష్ణ, బాలనర్సింహ, కుమార్, మహిళా నాయకురాళ్లు భాగ్యమ్మ, ఫర్వీన్, కృష్ణవేణి, జ్యోతి, లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

కాప్రా డివిజన్‌లో ..

కాప్రా, అక్టోబర్ 19 : కాప్రా డివిజన్‌లో ఉప్పల్ బీఆర్ఎస్ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి విజయం కోసం డివిజన్ నాయకులు, కార్యకర్తలు ప్రచారాన్ని ముమ్మరం చేశారు. గురువారం డివిజన్ పరిధిలోని వంపుగూడ విలేజి, వంపుగూడ కాలనీల్లో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ఇంటింటికీ తిరిగి కరపత్రాలు పంచుతూ కారు గుర్తుకు ఓటేయాలని, బండారి లక్ష్మారెడ్డిని గెలిపించాలని ఓటర్లను కోరారు. ఈ కార్యక్రమంలో డివిజన్ కార్పొరేటర్ స్వర్ణరాజు, బీఆర్ఎస్ నాయకులు సుడుగు మహేందర్‌రెడ్డి, గిల్బర్ట్, నవీన్‌గౌడ్, కొండల్‌గౌడ్, ఎన్.మహేష్, శ్రీకాంత్, బైరి భాస్కర్‌గౌడ్, శివకుమార్, బంక వెంకటేశ్, వస్కాల వెంకటేశ్, చందు, సరోజ, దేవి, గౌస్, గణేశ్, రఫీక్, సోమ్‌నాథ్ తదితరులు పాల్గొన్నారు.

చిలుకానగర్ డివిజన్‌లో..

ఉప్పల్, అక్టోబర్ 19 : చిలుకానగర్ డివిజన్‌లో కార్పొరేటర్ బన్నాల గీతాప్రవీణ్ ముదిరాజ్ ఆధ్వర్యంలో బస్తీ బస్తీకి బీఆర్ఎస్ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకుడు రాగిడి లక్ష్మారెడ్డి హాజరై ప్రచారం చేపట్టారు. బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలు వివరిస్తూ, మ్యానిఫెస్టోను తెలియజేస్తూ ఇంటింటి ప్రచారం చేపట్టారు. డివిజన్‌లోని మర్రి చెట్టు నుంచి న్యూరాంనగర్, ఆదర్శనగర్, ఎస్సీ కమ్యూనిటీహాల్ ప్రాంతాలలో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా చిలుకానగర్ డివిజన్ కాంగ్రెస్ నాయకుడు బొల్లం లక్ష్మణ్, ఆయన అనుచరులు బీఆర్ఎస్‌లో చేరా రు. ఈ కార్యక్రమంలో పలువురు నేతలు పాల్గొన్నారు.

నాచారంలో ప్రచారం చేస్తున్న కార్పొరేటర్ శాంతిసాయిజెన్ శేఖర్

కాప్రాడివిజన్, వంపుగూడ కాలనీలో ప్రచారం చేస్తున్న నాయకులు, కార్యకర్తలు

ఏఎస్‌రావునగర్ డివిజన్, కమలానగర్‌లో..

మీర్‌పేట్ డివిజన్ కైలాసగిరిలో ప్రచారం నిర్వహిస్తున్న కార్పొరేటర్ ప్రభుదాస్

ఎన్నికల నిర్వహణపై సమావేశం

అధికారులతో చర్చిస్తున్న అడిషనల్ కలెక్టర్ అభిషేక్ అగస్త్య

ఉప్పల్, అక్టోబర్ 19 : ఉప్పల్ నియోజకవర్గంలో ఎన్నికల నిర్వహణపై ఉప్పల్ మున్సిపల్ కార్యాలయంలో గురువారం రిటర్నింగ్ అధికారి, అడిషనల్ కలెక్టర్ అభిషేక్ అగస్త్య సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా మాడల్ కోడ్ ఆఫ్ కండక్ట్‌పై అధికారులతో చర్చించారు. అనంతరం పోలింగ్‌స్టేషన్లను సందర్శించి, ఏర్పాట్లు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఈఆర్ఓ శ్రీనివాసు, ఏసీపీ శ్రీనివాస్, సీఐ శ్రవణ్‌కుమార్, తాసీల్దార్ వెంకటనర్సింహారెడ్డి పాల్గొన్నారు.

లలితా త్రిపుర సుందరీదేవిగా అమ్మవారు

వెలుగుగుట్టలోని శ్రీదుర్గామల్లికార్జునస్వామి ఆలయంలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. ఈ మేరకు గురువారం దుర్గాపరమేశ్వరీ అమ్మవారు లలిత త్రిపుర సుందరీదేవిగా దర్శనమిచ్చారు. మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో గొరిగే మల్లేశ్, సంతోశ్, నవీన్, సూర్యప్రకాశ్, గీత, లక్ష్మి, కవిత, మంజుల, హనుమంతు, తదితరులు పాల్గొన్నారు. – *ఉప్పల్, అక్టోబర్ 19*

21న చిన్న చెరువులో బతుకమ్మ సంబురాలు

రామంతాపూర్, అక్టోబర్ 19 : ఈనెల 21 న రామంతాపూర్ లోని చిన్న చెరువులో బతుకమ్మ సంబురాలు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశామని మహిళా నాయకురాళ్లు జాజుల గౌరి, అంబటి భాగ్యలక్ష్మి, తాళ్ల మంగాగౌడ్, అరుణ, స్వర్ణషిండె తెలిపారు. గురువారం వారు చిన్న చెరువులో ఏర్పాట్ల స్థలం పరిశీలించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. ప్రతి ఏడాది ఇక్కడ బతుకమ్మ సంబురాలు నిర్వహిస్తున్నామన్నారు. ఈ సంవత్సరం ఈ సంబురాలను ఘనంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేశామన్నారు. ఉత్తమ బతుకమ్మకు బహుమతులు ఇవ్వనున్నట్లు తెలిపారు. ప్రేమలత, వీణ, పారిజాత, భాగ్య, కీర్తి, అలివేలు తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన బాస్కెట్‌బాల్ టోర్నమెంట్

ఉప్పల్, అక్టోబర్ 19 : నాచారంలోని డీపీఎస్‌లో ఇంటర్ స్కూల్ బాలుర బాస్కెట్‌బాల్ టోర్నమెంట్ నిర్వహించారు. ఈ సందర్భంగా మూడు రోజుల పాటు జరిగిన పోటీలు గురువారం మగిశాయి. దక్షిణ, మధ్య భారతదేశం నుంచి 14 పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు. డీపీఎస్ బెంగుళూరు సౌత్ ఈ బాస్కెట్‌బాల్ టోర్నమెంట్‌లో విజేతగా నిలిచింది. మొదటి రన్నర్స్ ఆఫ్ ట్రోఫీని డీపీఎస్ బెంగుళూరు నార్త్, రెండో రన్నరప్‌గా డీపీఎస్ బెంగుళూరు ఈస్ట్ గెలుచుకున్నాయి. ఈ కార్యక్రమంలో చైర్మన్ మల్కా కొమురయ్య, సీఓఓ మల్కా యశస్వీ, ప్రిన్సిపాల్ సునీతారావు, వైస్‌ప్రిన్సిపాల్ గౌరి, అంకిత పాల్గొన్నారు.

IN THE COURT OF THE HON'BLE JUNIOR CIVIL JUDGE CHEVELLA: RANGA REDDY DISTRICT: AT: CHEVELLA
I.A.No. 1393 of 2023
IN
O.S.No. 685 of 2022

Between:
1. Smt. M.Yadamma (Represented by their GPA. Mr. Yerupula Rajkhanna)
...Petitioner/Plaintiff
AND
1.Smt. Durgapu Prabhamma & Others
...Respondants/Defendants

To,
The defendant No.6
1.Sri. Madikonda Hamsa Reddy S/o. Linga Reddy, Aged about 52 years, Occ: Business, R/o. H.No. 8-106, Nehrunagar, Ramanthapur, Hyderabad-500013.

NOTICE

Please take notice that the Plaintiff have filed the above suit for partition and separate Possession against the defendants here in before the Hon'ble Court of Junior Civil Judge Chevella and the same coming for appearance of the above defendant No.6 and it is posted on 31/10/2023 by the Hon'ble Court for your appearance, therefore you appeared before the Hon'ble Court through personally or through authorized Counsel, otherwise the matter will be adjudicated in due process of Law.
Hence This Notice
//BY ORDER OF THE COURT//
Sd/- T.Balakrishnaiah, Advocate
Plot No. 33 & 34, Yadavamithra Colony, Muncipal Office Road, Bandlaguda Jagir, Muncipal Corporation, R.R. District-500086.

ఎన్నికల ప్రచారంలో భాగంగా గురువారం నాచారం డివిజన్‌లో వివిధ పార్టీలకు చెందిన మహిళలను బీఆర్ఎస్ పార్టీలోకి ఆహ్వానిస్తున్న కార్పొరేటర్ శాంతిసాయిజెన్ శేఖర్ , తదితరులు – *ఉప్పల్, అక్టోబర్ 19*

ఉప్పల్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డిని కలిసి పుష్పగుచ్ఛం అందజేస్తున్న బీఆర్ఎస్‌లో చేరిన పూడూరి జితేందర్‌రెడ్డి – **ఉప్పల్, అక్టోబర్ 19**

పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్దాం..

చర్లపల్లి, అక్టోబర్ 19 : ఉప్పల్ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు బీఆర్ఎస్ పార్టీ కృషి చేస్తుందని చర్లపల్లి డివిజన్ కార్పొరేటర్ బొంతు శ్రీదేవి అన్నారు. గురువారం చర్లపల్లి డివిజన్ పరిధిలోని రెడ్డి కాలనీలో డివిజన్ టీఆర్ఎస్ నాయకులతో సమావేశం నిర్వహించి ప్రచార సరళి పై కార్పొరేటర్ చర్చించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడు తూ.. డివిజన్ బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకు వెళ్లి డివిజన్ నుంచి అత్యధిక మెజారిటీ అందించేందుకు కృషి చేయాలని సూచించారు. కార్యక్రమంలో నాయకులు బాల్‌రెడ్డి, నేమూరి మహేశ్ గౌడ్, విద్యాసాగర్, నారెడ్డి, రాజేశ్వర్‌రెడ్డి, కనకరాజుగౌడ్, గిరిబాబు, ప్రభుగౌడ్, కొమ్ము రమేశ్, శ్రీకాంత్‌యాదవ్ పాల్గొన్నారు.